పాఠము మరియు వ్యాఖ్యానము: విల్లెమ్ డి వింక్

# యేసు
# మెస్సియా




లోకమును మార్చివేయగలవాడు

# ❖ అనగా ఏమిటి . . .




దూత: దేవుని అదృశ్యమైన వర్తమానికుడు (5 పేజి)

బైబిల్: బైబిల్ గ్రంథములో, దేవుడు మానవులను ఎలా చూస్తాడు, వారితో ఎలా వ్యవహరిస్తాడు అనే విషయాలు తెలుసుకోగలము.




ఆశీర్వాదము: తన చిత్తాన్ని నేరవేర్చేవారికి దేవుడు ఇవ్వగోరుతున్న ప్రతి మంచి ఈవి

ప్రభురాత్రి సంస్కారం: రొట్టె ద్రాక్షరసము పంచుకొనుట ద్వారా యేసు శిష్యులు ఆయన మరణ పునరుద్ధానాలను జ్ఞాపకంచేసుకొనుట (41 పేజి)



క్రాస్: హింస యొక్క పరికరం దేనిమీద యేసు చనిపోయాడు అతని స్వంత స్వేచ్ఛ ఇది మారింది యేసు యొక్క అన్ని కోసం సైన్ అనుచరులు (25,50 పేజి)

శిష్యులు: యేసును వెంబడించినవారు (18 పేజి)



ఈస్టర్:యేసు పునరుద్ధానమును జ్ఞాపకంచేసుకునే వేడుక. అదేరోజున యూదులు పస్కా పండుగను ఆచరిస్తారు (38-54 పేజీలు).

నిత్యజీవం: దేవుని చిత్తానుసారమైన యేసుతోడి జీవితం. ఇది మరణమును జయించి అంతములేనిది (23, 29-30 మరియు 59).



విశ్వాసం: ఆయన వాగ్దానం చేసినదానిని దేవుడు చేస్తాడని నీవు నమ్మడం (58 పేజి).



క్షమాపణ: క్షమాపణ పొందడానికి ఎవరికి యోగ్యత లేకపోయినా దేవుడు అందరిని క్షమిస్తాడు. నీవు నీ పాపముల నిమిత్తము పశ్చాత్తాపపడి యథార్థముగా మార్పునొందగోరితే దేవుడు నిన్ను క్షమిస్తాడు. మన దోషశిక్ష యేసు సిలువలో భరించాడు గనుక పాప క్షమాపణ మనకు అందుబాటులోనికి వచ్చింది (58 పేజి).

దేవుని రాజ్యము: ఎక్కడైతే ప్రజలు దేవునికి విధేయులై ఉంటారో అక్కడ దేవుని రాజ్యము ప్రత్యక్షముగా ఉంటుంది.

పరిశుద్ధాత్మ: యేసును వెంబడించే వారిలో దేవుడు నివాసము చేసే దేవుని ఆత్మ. (58 పేజి).

యేసు: దేవుని కుమారుని పేరు, ఈ మాటకు 'దేవుడు రక్షించును' అని అర్థము.

మెస్సియా: 'అభిషిక్తుడైన రాజు ' మెస్సియా అనే హెబ్రీ భాష పదము గ్రీకు భాషలో క్రీస్తు అని తర్జుమా చేయబడింది (52, 55 పేజీలు).

ప్రార్థన: నెమ్మదిగా లేదా బిగ్గరగా నీవు దేవునితో మాట్లాడడం మరియు ఆయనకు వినడం (18, 19, 42 పేజీలు).

పునరుద్ధానము: యేసు మృతులలోనుండి లేచాడు. ఒకానొక దినాన అందరూ మృతులలోనుండి తిరిగి లేపబడుతారు. అప్పుడు దేవుడు ప్రతి ఒక్కరికి తీర్పు తీర్చుతాడు (53-57 పేజీలు).


పునరాగమనం: యేసు భూమిమీదకు తిరిగి వచ్చినపుడు సమస్తము క్రొత్తవిగా చేయబడతాయి. భూమ్యాకాశములు దేవునిచే నూతనపరచాబడతాయి (57 పేజి).

సాతాను: దేవునికి మరియు మానవునికి కూడా ఉన్న అదృశ్య శత్రువు. వీనినే దయ్యము అని కూడా అంటారు.

పాపము: దేవుని చిత్తానికి వ్యతిరేకముగా మనము చేసే క్రియలు. ఇది మనపట్ల దేవుడు కలిగివున్న ప్రణాళికను మనము నెరవేర్చకుండా అడ్డుపడతుంది (4 పేజి).

దేవుని కుమారుడు: యేసు నామము. ఆయన దేవుడైవుండి, దేవుని కుమారునిగా మానవ రూపములో ఈ భూమి మీదకు వచ్చాడు.

jezus messias - vel 1





# మెస్సియా అనబడిన యేసు ఎవరు?

దాదాపు 2000 సంవత్సరాల క్రితం యేసు ఇశ్రాయేలు దేశములో జీవించినాడు. ఆయననే మనము 'యేసు మెస్సియా' లేదా యేసు క్రీస్తు అని పిలుస్తాము. ఆయనే రాజు అని దీనర్ధము. అయినప్పటికీ, యేసు కేవలము రాజు మాత్రమే కాదు. ఆయన దేవుని కుమారుడు మరియు మనుష్యకుమారుడు అని కూడా పిలువబడ్డాడు. అనగా ఆయన దేవునికి మరియు మానవులకు కూడా చెందినవాడు. యేసు జీవిత చరిత్ర బైబిల్ గ్రంధములో వర్ణించబడింది. అన్ని కాలాలలో ఇది అద్భుతమైన వృత్తాంతం.

# యేసు కాలము

యేసు పుట్టుకతో మన యుగము ఆరంభమవుతుంది. ప్రజలు కాలినడకన లేదా గాడిదపై ఎక్కి లేదా ఒంటెలమీద, లేదా గుర్రములపై ప్రయాణముచేసేవారు. ఆ కాలములో ఐరోపాలోని ప్రధాన భాగము, మధ్య తూర్పు మరియు ఉత్తర ఆఫ్రికా రోమా సామ్రాజ్యంచే ఆక్రమించబడి ఉండేది. అనేకులకు చదవడము వ్రాయడము వచ్చేది కాదు గానీ, ఇశ్రాయేలు దేశపు యూదులకు మాత్రము చదవడము వ్రాయడము తెలుసు. వారు 'పుస్తకములోని ప్రముఖులు' అని పిలువబడేవారు. బైబిల్ అనబడే ఈ పుస్తకములో దేవుడు మాట్లాడుతాడు. ఉనికిలో ఉన్న ప్రతీదానిని ఆయనే సృష్టించాడు. మనుష్యులందరితో ఆయన సహవాసాన్ని కోరుకున్నాడు. దీనిని యేసు తన జీవితములో ఎంతో స్పష్టముగా కనబరచారు.






# ❖ యేసు కాలములో ఇశ్రాయేలు

**రాజధాని:** యేరుశాలేము

**రాష్ట్రములు:** గలిలయ, సమరయ, యూదయ

**పరిమాణం:** సుమారు 28,000 km2 (10,810 చదరపు మైళ్ళు)

**వాతావరణం:** ఉప ఉష్ణమండలం


**రాజకీయం:** క్రీ.పూ 63 నుండి ఇశ్రాయేలు రోమీయులచే పరిపాలించబడుచున్నది.


**ప్రభుత్వము:** రోమా గవర్నర్ పొంతి పిలాతు ఇశ్రాయేలును పరిపాలిస్తునాడు. రోమన్ చక్రవర్తియైన తిబెరియ ఇతని మీద అధికారిగా ఉన్నాడు.


**మతము:** యూదయ మతము. యూదులకు యేరుశాలేములో దేవాలయం ఉన్నది. అక్కడ మతపరమైన ఆచారాలను నిర్వర్తించడానికి యాజకులు ఉన్నారు. అంతేకాక, ప్రజలకు దేవుని లేఖనాలను ఉపదేశించే పరిసయ్యులు అని పిలువబడే ధర్మశాస్త్రోపదేశకులు కూడా ఉండేవారు.


**భాషలు:** హీబ్రూ (యూదుల భాష), గ్రీకు (అంతర్జాతీయ అధికారిక భాష). లాటిన్ (రోమీయుల భాష).






జనులందరు ఎందుకు ఈ నది దగ్గర గుమిగూడారు?


దేవుడు ఒక నూతన కార్యము
చేయబోవుచున్నాడు, మిమ్మును
మీరు సిద్ధపరచుకోండి!



క్రొత్త జీవితం ప్రారంభించండి!
మీరు దేవుని నుంచి తప్పించుకొలేరు. ఇప్పుడే గొడ్డలి చెట్లవేరున ఉంచబడియున్నది.
మంచి ఫలము ఫలింపని ప్రతి చెట్టును నరకబడి అగ్నిలో వేయబడును.
అది వినండి, మనము మంచివారము కాదంటారా?
దేవుని తీర్పునుండి ఎవరూ తప్పించుకోలేరు నా వెనుక వచ్చుచున్నవాడు మీ అంతరంగములను నూతనపరచి మిమ్మును రక్షిస్తాడు.
మీ జీవితము నూతన పరచాబడాలని యధార్ధముగా కోరుతున్నారా? అయితే ఈ నీళ్ళలోకి వచ్చి బాప్తీస్మము పొందండి.
ఇప్పుడు మీరు నూతన జీవితాన్ని ఆరంభించడానికి మీ పాపములనుండి పరిశుద్ధులైనారు


ఆ నది యెద్ద ఉన్న ప్రసంగీకుని అందరూ బాప్తీస్మమిచ్చు యోహాను అని పిలుస్తున్నారు.
ఇది నా గురించి కాదు. నేను నిన్ను సిద్ధం చేస్తున్నాను ఇంకెవరో. దేవుడు కోరుకునేది మనకు చూపుతాడు. ఆయన దేవుని ఆత్మ యొక్క అగ్నిలో బాప్తిస్మమిస్తాడు. అది పూర్తిగా మారుతుంది.
అటు తరువాత..
నేను....నేను నీచే బాప్తీస్మము పొందాలి!
ఇప్పటికి కానిమ్ము, తరువాత దేవుడు కోరిన దానిని మనం చేద్దాం.
తండ్రీ, నీ రాజ్యము వచ్చును గాక, నీ చిత్తము నెరవేరును గాక!
అకస్మాత్తుగా, ఆకాశమునుండి ఒక స్వరము...
ఇదిగో నీవు నా ప్రియ కుమారుడవు, నీయందు నేను ఆనందించుచున్నాను.



ఇశ్రాయేలీయులను రాబోయే మెస్సియాను కొరకు బాప్తీస్మమిచ్చుయోహాను సిద్ధపరచాడు. ఈ కాలములో రోమ సామ్రాజ్యం ప్రపంచములోని అత్యధిక భాగాన్ని పరిపాలించుచున్నది. విశాలమైన రోమా సామ్రాజ్యంలో ఇశ్రాయేలు ఒక చిన్న భూభాగము...
ఇశ్రాయేలు
కపెర్నాహోము
గలిలయ
కానా
నజరేతు
యోర్దాను
యేరుశలేము
యూదయ
యూదా జనులు వారి రక్షకుడైన మెస్సియా కొరకు ఎదురుచూస్తున్నారు. వారి ప్రాచీన గ్రంధాలలో ఆయన రాకను గూర్చి ప్రవక్తల ద్వారా ప్రవచించబడింది. ఆయన వచ్చి ఇశ్రాయేలును గొప్పచేస్తాడు...
కానీ యోర్దాను నది దగ్గర బాప్తీస్మమిచ్చు యోహాను యేసును చూచి బలియాగము కొరకైన గొర్రెపిల్ల అని పరిచయంచేసాడు...
ఇదిగో, లోక పాపము మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల!
దేవుని ఆత్మ యేసును అరణ్యములోనికి కొనిపోయెను...
40 దినములు 40 రాత్రులు యేసు ఒంటరిగా అరణ్యములో గడిపాడు. ఆ దినములలో ఆయన ఏమి తినలేదు. ఆయన ప్రార్ధనలో గడిపాడు. నెరవేర్చవలసిన కార్యములకొరకు తనను తాను సిద్ధపరచుకున్నాడు...
యేసు దేవుని చిత్తాన్ని నెరవేర్చవలసివుంది. తన ప్రజలు భయము, తృణీకారము మరియు మరణముల నుండి విముక్తిపొందాలని దేవుడు కోరుతున్నాడు...
అవును తండ్రీ! నీ కోరికచొప్పున నేను చేస్తాను!
యేసు, అదృశ్యమైన చీకటి రాజ్యానికి అధిపతియైన సాతాను చేత శోధింపబడ్డాడు. దేవునికి మరియు మానవునికి కూడా శత్రువైన సాతాను ఈ లోకాన్ని ద్వేషము, అనారోగ్యము మరియు మరణము ద్వారా శాసిస్తున్నాడు...




అయితే సాతాను యేసు దేవుని చిత్తాన్ని నెరవేర్చకుండా చేయడానికి ఆయనను శోధింప నారంభించాడు...
నీవు దేవుని కుమారుడవైతే ఈ రాళ్లు రొట్టెలగునట్లు ఆజ్ఞాపించుము!
లేదు! "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోతనుండి వచ్చు ప్రతిమాటవలనను జీవించును" అని దేవుని గ్రంధములో వ్రాయబడింది.
నీవు దేవుని కుమారుడవైతే, అది నిరూపించుకోవడానికి దేవాలయము శిఖరమునుండి క్రిందికి దుముకుము! ఆయన నిన్ను గూర్చి తన దూతల కాజ్ఞాపించును, నీ పాదమెప్పుడైనను రాతికి తగులకుండ వారు నిన్ను చేతులతో ఎత్తికొందురు అని వ్రాయబడింది కదా?
తోబుట్టువుల! ఇది కూడా వ్రాయబడింది: "మీరు కాకూడదు సవాలు దేవుడు"
చూడు, యీ లోకరాజ్యములన్నిటిని, వాటి మహిమను నీకిచ్చెదను నీవు నాకు సాగిలపడి నమస్కారము చేయుము.
సాతానా, పొమ్ము – ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను అని వ్రాయబడియున్నది.
అపవాది యేసును విడిచిపోగా, ఇదిగో దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేసిరి.
యేసు తాను వచ్చిన గలిలయ ప్రాంతమునకు తిరిగి వెళ్ళిపోయెను. ఆయన ఆత్మపూర్ణుడై ఆయా ప్రాంతములలో సంచరించుచుండెను, జనసమూహములు ఆయనను వెంబడించిరి. యేసు మేస్సీయా అని వారు ఆతృతగా ఎదురుచూస్తున్నారు...



గలిలయ పర్వత ప్రాంతములలో కానా అను ఊరిలో ఒక వివాహము జరిగింది....
యేసు కూడా తన తల్లి మరియు శిష్యులతో సహా ఆ వివాహమునకు హాజరయ్యారు...



అయితే ఆ విందు మధ్యలో...
ఏమిటి ఈ ఘోరం! ద్రాక్షరసము అయిపోయింది!!
యేసు మీతో చెప్పినట్లు చేయండి!
ఇక్కడ ఉన్న పెద్ద పెద్ద రాతిబానలను నీళ్ళతో నింపి విందు ప్రధాని యొద్దకు తీసుకెళ్ళండి.
?
నీళ్ళే? కానీ ఇది ద్రాక్షరసము! మంచి ద్రాక్షరసము!
దీని రుచి చూడు! విందు చివరివరకు ఇంకను మంచి ద్రాక్షరసము నీయొద్ద ఉంచుకున్నావా?
ఏమి వేడుక! ఏమి వివాహము! నీళ్ళు ద్రాక్షరసముగా మారిపోయాయే! అది కూడా మంచి ద్రాక్షరసముగా!
నజరేయుడైన యేసు దీనిని చేసాడు!
ఎవరతను ?


కపెర్నహోము గలిలయ తీరమునవున్న చేపలుపట్టే వృత్తిలో ఉన్న
సంపన్నమైన గ్రామము. ఇక్కడ యేసు తాను
నెరవేర్చవలసిన దేవుని కార్యములను గూర్చి వివరించడం మొదలుపెట్టారు...
ఇక్కడే ఆయన తన
శిష్యులను ఎన్నుకున్నారు...
పేతురు, మీ దోనెలు
లోతునకు నడిపించి
అక్కడ మీ వలలు వేయుడి.
ఏలినవాడా, రాత్రంతయు
శ్రమపడినను మాకేమియు
దొరకలేదు.
అయినను నీ
మాటచొప్పున చేస్తాను...
ఇదేమిటి! నేను
నమ్మలేకపోతున్నాను!


యోహాను, యాకోబు, కొంచెం ఇలా వచ్చి సహాయంచేయండి! జీవితానికి సరిపో యేంత విస్తారముగా పట్టాము...
ప్రభువా నన్ను విడిచిపో! నేను పాపిని.
భయపడకు పేతురూ
ఇప్పటినుంచి నీవు మనుష్యులను పట్టే జాలరిగా ఉంటావు.
నన్ను వెంబడించు!


యేసు తన శిష్యులతో కలసి
యేరుశాలేము ఉత్తరాభాగములో
సంచరించనారంభించారు. దేవుని
రాజ్యము సమీపించియున్నదని
అందరికి బోధింపనారంభించారు.
ఆయన మాటలు పరిపూర్ణ శక్తితోను
కృపతోను నింపబడివుండేవి.
ఆయను రోగులను స్వస్థపరచుచు
అపవాదిచేత పీడింపబడుచున్నవారిని
బాగుచేయుచు సంచరించుచుండెను.
బహుజనసమూహములు ఆయనను
వెంబడించారు. ఇశ్రాయేలు కేంద్ర
పట్టణమైన యేరుశాలేము పరిసర
ప్రాంతాలనుంచి కూడా ప్రజలు
ఆయనయొద్దకు వచ్చేవారు...














మనుష్యులు మీకేమి చేయాలని మీరు కోరుతున్నారో మొదట మీరు వారికి ఆలాగున చేయుడి.
మీ శత్రువులను ప్రేమించి వారికొరకు ప్రార్థన చేయండి.
ఇతరులను ఆకర్షించాలని కాక రహస్యముగా మీరు మేలు చేయండి.
ఒక స్త్రీని మోహపుచూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును.
దేహమునకు దీపము కన్నే. నీ కన్ను తేటగా ఉన్నయెడల నీ దేహమంతయు వెలుగుమయమై ఉండును. కానీ నీ కన్ను మసకబారినదైతే నీ దేహమంతయు చీకటిమయమైపోతుంది.
ఎవడును ఇద్దరు యజమానులకు దాసులుగా ఉండలేడు. దేవునికి సిరికి దాసులు కాలేరు.
రేపటిని గూర్చి చిమ్తింపకుడి. దేవుని రాజ్యమును చిత్తమును మొదట వేదకుడి మీకు కావలసినవన్నీ మీకు అనుగ్రహించబడతాయి.
నా మాటలు విని వాటిచొప్పున చేస్తే బండమీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిమంతునిలా ఉంటారు. లేదంటే ఇసుక మీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని పోలివుంటారు.




ఒకానొక రోజు కపెర్నహోములో యేసు ఉన్న ఇంటిలో మరియు ఇంటిచుట్టు ప్రజలు గుమిగూడి ఉన్నారు.
మనము లోపలి వెళ్ళలేము.
అలా అయితే మంచముతో సహా పైకప్పునుంచి లోనికి చేర్చుదాం.
అక్కడ ఏమి జరుగుతోంది?
వారినేమి అనకండి! అతని స్నేహితుల విశ్వాసము చాల గొప్పది.
నీ పాపములు క్షమింపబడినవి.
విన్నావా? అలా చెప్పడానికి అతనికి ఎంత ధైర్యం!
అతడు దేవదూషణ చేస్తున్నాడు!
దేవుడు మాత్రమే పాపములను క్షమించగలడు
నీ పాపములు క్షమింపబడియున్నవని చెప్పుట సులభమా, లేచి నడువుమని చెప్పుట సులభమా?
అయినను పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి అధికారము కలదు. నీవు లేచి నీ మంచమెత్తికొని నీ యింటికి పొమ్ము...



మహాద్భుతం!
అవును! నేను స్వస్థత పొందాను! యేసు నీకు స్తోత్రం!
కుంటివాడు నడువగలుగుతున్నాడు!
యేసు ఎన్నో మంచి కార్యాలు చేసాడు. అయన జ్ఞానముతోను అధికారముతోను మాట్లాలడేవాడు. దయను కృపను మాత్రమే అయన బోధించాడు. కానీ అందరూ ఆయనను ఇష్టపడలేదు. మతాధికారులు ఆయనను ధర్మశాస్త్రమును గూర్చి నిలదీసేవారు. యేసు ధర్మాశాస్త్రాన్ని పాటిస్తున్నారా లేదా అని నిత్యం ఆయనను తప్పుబట్టాలని చూసేవారు. ఆ సబ్బాతుదినమున కూడా అదే జరిగింది. వారములో అది మొదటిరోజు, ఆ రోజున ఎవరూ ఏపని చేయకూడదు...
ఇదిగో ఇక్కడ ఊచచేయి గలవాడు ఒకడున్నాడు. ఈరోజున ఇతనిని బాగుచేయడం సరియేనా?
నీ చేయి చాపు!
హే.....నేను స్వస్థపడ్డాను!
మనము యేసును వదిలించుకోవాలి!
ప్రజలలో కలవరాన్ని లేవనెత్తుతున్నాడని యేరుశాలేము అధికారులకు తెలియజేయాల్సిందే.



మతనాయకులకు మరియు యేసుకు మధ్య వివాదము
చెలరేగినందున యేసు ఆ ప్రాంతాన్ని విడిచి తన శిష్యులతో కలసి
సరస్సులో బయలుదేరి వెళ్ళిపోయాడు....
ఏలినవాడా! మేము
మునిగిపోతున్నాము,
మమ్మును రక్షించు....!
అల్ప విశ్వాసులారా
ఎందుకు
కలవరపడుతున్నారు?



నిమ్మళమగును గాక!
వారి దోనెను దరికి లాగి ఒడ్డుకు చేర్చారు. అంతలో కొండల వెనకతట్టునుంచి ఒక కరుకైన శబ్దం...



అక్కడ ఒకడు ఒంటరిగా నివసిస్తున్నాడు. వాడు దయ్యముపట్టినవాడు...
ఆయనే! హూ...
ఆయన వస్తున్నాడు
ఆ...ఆ... ఏంటి యేసు!
అపవిత్రాత్మా, ఈ మనుష్యుని పీడించుట మాని ఇప్పుడే విడచి పొమ్ము!
సర్వోన్నతుడైన దేవుని కుమారుడా, నాతో నీకేమి పని?
నీ పేరేంటి?
నాపేరు సేన, ఏలయనగా మేము అనేకులము.
మమ్మును ఆ పందులలోనికి పంపించు.
పో....!


?
నేను పూర్తిగా బాగుపడ్డాను!!!
మమ్మును విడిచి పొమ్ము!
నేను నీతో రావొచ్చా?
ఒద్దు, ఇక్కడే ఉండి దేవుడు నీకు చేసినది అందరికి తెలియజేయి.


నా తండ్రి ఏమి చేయుట నేను చూస్తున్నానో నేను అదే చేస్తున్నాను అని మీరు తెలుసుకొనగోరుతున్నాను.
యేసు అలవాటుగా ఏకాంత స్థలానికి ప్రార్ధన చేసుకోవడానికి వెళ్ళేవారు....
ఒక రాత్రి ప్రార్థించిన తరువాత, యేసు తన పండ్రెండు మంది అపోస్తలులను ఏర్పాటుచేసుకున్నాడు. వారికి దయ్యముల మీద, దురాత్మా శక్తులమీద అధికారమిచ్చాడు...
పేతురు మరియు అంద్రేయ వారిద్దరూ సహోదరులు...
యాకోబు యోహానులు కూడా సహోదరులు...
ఫిలిప్పు మరియు నతనియేలు...



తోమ మరియు మత్తయి (ఇతడు పూర్వము రోమా ప్రభుత్వము తరపున సుంకము వసూలు చేయువాడు)...
తద్దయి మరియు వేరొక యాకోబు...
సీమోను, అత్యంత దుడుకువాడు మరియు ఇస్కరియోతు యూదా...
మిమ్మును చేర్చుకొనువారి యొద్దకే వెళ్ళండి, మిమ్మును చేర్చుకొనువాడు నన్నును నన్ను పంపినవానిని చేర్చుకున్నట్టే
వారికప్పగింపబడిన పనికి పూనుకొని ఉత్సాహంగా ఆ పండ్రెండుగురు అపోస్తాలు బయలుదేరారు. యేసు వారితో చెప్పినదంతా వారు చేసారు. అటుపిమ్మట యేసు వారిని విడచి ఏకాంతస్థలానికి వెళ్ళడానికి పూనుకున్నాడు. కానీ బహుజనసమూహము ఆయనను వెంబడించారు....
చూడుడి, కోత ఎంతో విస్తారముగా ఉన్నది గాని పనివారు కొందరే. కోతకు పనివారిని పంపమని కోత యజమానిని వేడుకొనుడి.



యేసు బోధించుచు ప్రకటిస్తూ స్వస్థపరుస్తూ సంచరించుచుండగా, చాలా కాలము గడిచిపోయింది...
ఫిలిప్పు, ఈ జనులందరు ఈ సమయంలో ఆహారాన్ని ఎక్కడి నుంచి తెచ్చుకుంటారు? మీరే వారికి ఆహారము పెట్టవచ్చు కదా?
మన యెద్ద కేవలం 200 నాణెములు మాత్రమే ఉన్నాయి. అవి వీరికి ఆహారము పెట్టడానికి ఏమాత్రము చాలవు.
ఒక చిన్నవాని యెద్ద ఐదు రొట్టెలు రెండు చిన్న చేపలు ఉన్నాయి. ఇవే మన యెద్ద ఉన్న ఆహారము.
ప్రజలను ఎబదేసిమంది చొప్పున పంక్తులుదీరి కూర్చుండబెట్టుడి.
యేసు దేవునికి కృతజ్ఞతలు చెల్లించి....
ఆ రొట్టెలను చేపలను విరచి ... పంచిపెట్టాడు....



యేసు విరచి విస్తరించిన
ఆహారమును
వేలాదిమంది జనులు
తృప్తిగా తిన్నారు.
మనము ఆయనను
రాజును చేయాలి!
ఈయనే మనకొరకు
వాగ్దానము చేయబడిన
మేస్సీయా!
చూడు! ఇంకా
పండ్రెండు గంపల
నిండా ఆహారము
మిగిలింది.
ఇది జనసమూహములను వారి ఇళ్ళకు పంపిచేసే
సమయము. మీరు కూడా దోనెలు తీసుకుని
అద్దరికి వెళ్ళిపోండి. నేను ఈ కొండమీద ఉండి
ప్రార్ధనలో గడుపుతాను.



ఆ రాత్రి...
బాబోయ్! భూతం!
భయపడకుడి, నేనే!
ప్రభువా ఇది నీవే అయితే నీళ్ళమీద నడచి నేను నీయొద్దకు రావడానికి సెలవిమ్ము.
రా...
ప్రభువా నన్ను రక్షించు!
పేతురు, ఎందుకు సందేహపడ్డావు?

కొందరు యేసును రాజును చేయాలనుకున్నారు. రోమా ఆధిపత్యాన్ని ఆయన తరిమికొడతాడని వారు ఆశించారు. నానాటికి యేసుకు విరోధులు ఎక్కువవుతున్నారు. ఆయన ప్రజలుకు మేలుచేస్తున్నప్పటికీ, మత నాయకులు మాత్రం ఆయన ధర్మాశాస్త్రాన్ని ఉల్లంఘనచేస్తున్నాడనే ఉద్దేశ్యములోనే ఉన్నారు. ప్రజలను ఆయనకు వ్యతిరేకముగా రెచ్చగొట్టి ఆయననుంచి దూరంచేయాలని ప్రయత్నిస్తూనే ఉన్నారు.








యేసుకు బెదిరింపులు ఆరంభమయ్యాయి. కొందరు ఆయనను రాళ్ళతో కొట్టాలని చూచారు. అప్పుడు ఆయన గలిలయను విడచి వెళ్ళిపోయారు. స్త్రీ పురుషులు కొందరు ఆయనను వెంబడించగా ఆయన ఇశ్రాయేలు ప్రాంతములో తన పరిచర్య కొనసాగించడానికి బయలుదేరారు.
గలిలయ
యేరుశాలేము
ఇశ్రాయేలు
అటుపిమ్మట ఆయన తిరిగి యేరుశాలేమునకు చేరుకున్నాడు.
త్రోవలో....
ప్రజలు నన్ను గూర్చి ఏమనుకుంటున్నారు?
నీవొక ప్రక్తవని చెప్పుకుంటున్నారు.
మీరేమనుకుంటున్నారు?
మీరైతే నాగురించి ఏమనుకుంటున్నారు?
నీవు సజీవుడైన దేవుని కుమారుడవైన క్రీస్తువు!
ఈ సంగతి ఎవరికీ చెప్పకండి. మేస్సీయా యేరుశాలేముకు వెళ్ళాలి అక్కడ శ్రమపడి మరణించాలి. అయితే మూడవదినమున ఆయన తిరిగి సమాధినుంచి లేస్తాడు.


ఆ మార్గమున కొందరు రోమా ప్రభుత్వము
విధించిన మరణశిక్షగా సిలువ వేయబడ్డారు....
నన్ను వెంబడింపగోరువారు
తమ సిలువను ఎత్తుకొని
నన్ను వెంబడించాలి.
తన ప్రాణమును దక్కించుకోనగోరువాడు
దానిని పోగొట్టుకొనును. కానీ
తన ప్రాణమును పెట్టగోరువాడు
దానిని సంపాదించుకొనును.
దేవుడొక్కడే అని
మీరు తెలుసుకోవాలి.
ప్రధానమైన విషయమేమిటంటే
నీ పూర్ణహృదయముతో నీ దేవుని ప్రేమించాలి,
అలాగే నిన్నువలె నీ పోరుగువానిని ప్రేమించాలి.



ధర్మాశాస్త్రానుసారముగా ఇశ్రాయేలు దేశములో చర్మవ్యాధులు గలవారిని అంటరానివారిగా ఎంచేవారు. వారు ఊరికి దూరముగా వెలివేయబడి నివసించేవారు. వారిని ఎవ్వరూ ముట్టకూడదు...
అటువంటి రోగులు వస్తున్నపుడు హెచ్చరిక చేస్తూ రావాలి...
అపవిత్రులు!
అపవిత్రులు!
యేసు! బోధకుడా! మమ్ము కరుణించు.





మీరు వెళ్లి మిమ్మును మీరు యాజకునికి కనబరచుకొనుడి!
వెళ్ళండి పూజారి? ఉండాలి పరిశీలించబడినవి ?
మేము ఉంటాం అప్పుడు నయం?
?
!
అవును మనం శుద్ధులమయ్యాం!
మనం బాగుపడ్డాం!!
రండి!
దేవునికి స్తోత్రం! దేవుడు మంచివాడు! స్తోత్రం!
పదిమంది శుద్ధులైరికారా? మిగిలిగా తొమ్మిదిమంది ఎక్కడ?
లెమ్ము! నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచింది, నీవు రక్షింపబడ్డావు.





యేరుశాలేములోని మతాధికారులు ఆయన బోధలు వినడానికి జనులను పంపించారు. ఆయన మంచివాడని కాదుగాని, మాటలలో ఆయనను చిక్కులపెట్టవలెనని వారాలగు చేసారు.
వ్యభిచారముచేయువారు, రోమా ప్రభుత్వములో పనిచేసే సుంకపు గుత్తదారుల వంటి పాపులతో యేసు సహవాసం చేసేవారు...
మనలను రక్షించడానికే మెస్సియా వచ్చాడు.
విశ్రాంతి దినమున యేసు రోగులను స్వస్థపరచేవాడు, అయితే ఆ దినమున ఎవరూ ఏపనీ చేయడానికి అనుమతి లేదు..
స్వస్థపడుము!
పిల్లలంటే ఆయనకు ఎంతో మక్కువ...
చిన్న పిల్లలను నా యొద్దకు రానియ్యుడి. ఇలాటి వారిదే పరలోకరాజ్యం.



యేరుశాలేమునకు సమీపమున ఉన్న బెతనియ గ్రామమునకు యేసు ఆహ్వానించబడ్డాడు. లాజరు రోగియైయున్నాడు. అతడు మరియు అతని సోదరీమణులు మార్తా మరియలు యేసుకు మంచి స్నేహితులు. యేసు ఆ గ్రామమునకు వచ్చినపుడు లాజరు చనిపోయి పాతిపెట్టబడి అప్పటికి మూడురోజులు గడిచిపోయాయి అని తెలియజేయబడింది...
ప్రభువా!
నువ్విక్కడే ఉండివుంటే మా సహోదరుడు చనిపోయేవాడు కాడు!
నీ సహోదరుడు మళ్ళీ లేస్తాడు మార్తా.
మృతుల పునరుద్ధాన దినమున లేస్తాడని నాకు తెలుసు.
పునరుద్ధానమును జీవమును నేనే. నా యందు నిలిచియుండువాడు చనిపోయినను తిరిగి లేస్తాడు. ఇది నీవు నమ్ముతున్నావా మార్తా?
అవును ప్రభువా నేను నమ్ముతున్నాను. ఇశ్రాయేలు విమోచన కొరకు వాగ్దానము చేయబడిన దేవుని కుమారుడవు, రక్షకుడవు — మేస్సీయావు నీవే అని నేనెరుగుదును.
అతనిని ఎక్కడ సమాధిచేసారు?
ప్రభువా, వచ్చి చూడండి!


చూడండి ఆయన లాజరును ఎంతగా ప్రేమించాడో.
కానీ లాజరు చనిపోకుండా ఆయన ఆపలేదు.
మరణించిన వారు ప్రేతవస్త్రములలో చుట్టబడి రాతి సమాధిలో ఉంచబడడం ఆనవాయితీ...
రాయి దొరలించండి!
ప్రభువా, ఇప్పటికే నాలుగు దినములు అయింది. సమాధి కంపుకొడుతుంది...
నీవు దేవుని మహిమను చూస్తావు.
తండ్రీ, నేనెవరో ప్రజలు గుర్తించుటకు నేను దీనిని చేస్తున్నాను.
లాజరు, బయటికి రా!
అతని ప్రేతవస్త్రములు విప్పి అతనిని పోనీయుడి.














అందరికొరకు ఒక్కడు చనిపోవచ్చు! అందుకే మతాధికారులు యేసును పట్టుకోనడానికి అవకాశంకోసం ఎదురు చూస్తున్నారు. ఆయన యేరుశాలేముకు ప్రయాణమయ్యాడు. ఇదే అదను. రోమీయులు యేసుకు మరణశిక్ష విధించాలని వారి కోరిక...



అదే సమయంలో బేతనియలో ఒక విందు జరుగుతోంది...
మరియా!
ఆ అత్తరును ఎందుకు వృధా చేసావు. అది ఒక జీవితకాలపు విలువగలది.
దానిని అమ్మి వచ్చిన ధనముతో బీదలకు ఏదైనా మేలు చేయవచ్చు. అలా ఎందుకు చేయలేదు
యూదా, ఆమెను అభ్యంతరపరచకు నన్ను పాతిపెట్టు దినమునకు ఆమెను దీని నంచుకొననియ్యుడి


పస్కా పండుగ సమీపించినందున
బహుజనసమూహములు యేరుశాలేమునకు
ప్రయాణమయ్యారు.
వారు దేవాలయమునకు బలులు తీసుకొస్తారు...


అధికారులు ఆయనను చంపజూస్తున్నారని
తెలిసి కూడా యేసు
యేరుశాలేముకు బయలుదేరాడు...



ఆయనను చూచి ప్రజలు ఆనందించారు...
స్తోత్రం!
హోసన్నా!
ప్రభువు పేరట వచ్చుచున్న ఇశ్రాయేలు రాజు చిరంజీవి అవును గాక!
ఇశ్రాయేలు రాజు!
హోసన్నా!
యేరుశాలేమా, సమాధానము ఎలా పొందాలో నీవు ఎరిగితే మేలు. కానీ నీవు దానిని కోరడంలేదు.
హోసన్నా!
మన ప్రయత్నములెట్లు నిష్ప్రయోజనమై పోయినవో చూడుడి. ఇదిగో లోకము అయన వెంట పోయినది.
అతడు దీనిని ఆపాలి,



దేశ రాజధానిలో ఉన్న దేవాలయము
యూదా మతానికి కేంద్రము...
పస్కా సందర్భంగా
గొర్రెపిల్లలను బలిస్తారు...
ప్రజల పాప ప్రాయశ్చిత్తం
కొరకు ఇలా
బలులు అర్పిస్తారు...
కానీ ప్రజల అపరాధము, దోషము, శిక్ష మరియు తీర్పు యొక్క భయము నుండి గొర్రె పిల్ల బలి ఎలా విడిపించగలుగుతుంది?
దేవాలయము ఆవరణలో జనులు వ్యాపారములో
రూకలు మార్పుపనిలో ఉన్నారు....
అకస్మాత్తుగా యేసు
అక్కడికి వచ్చాడు...



నా ఆలయము ప్రార్ధానా మందిరము అనబడుతుంది, దానిని మీరు దొంగల గుహగా చేసారు.
అతడు చాలా ప్రమాదకరమైన వ్యక్రి! కానీ ప్రజలు అతనినే వెంబడిస్తున్నారు.
మనం అతనిని వదిలించుకునే మార్గం వెదకాలి.


అతనిని పట్టుకోవడానికి ప్రణాళికవేయాలి. అప్పుడే మనం అతనిని చంపగలం.
కానీ పండుగ సమయంలో వద్దు, ప్రజలలో గలిబిలి రేగుతుంది.
ఆయనను అప్పగిస్తే నాకు ఎంత ఇస్తారు?
అతడు యూదా, యేసు శిష్యులలో ఒకడు.
నేను యేసును మీకు అప్పగిస్తాను.
యేసు నిమిత్తము నీకు ముప్పై వెండి నాణెములు ఇస్తాము. ఒక బానిసకు ఇచ్చే విలువ ఇంతే.


పస్కా పండుగకు ముందు వారము యేసు దేవాలయములో ప్రజలతో మాట్లాడాడు. యేరుశాలేము పతనమైపోతుందని, అందరూ చెదరిపోతారని ప్రవచించారు. ఆయన ప్రజలను ప్రేమిస్తున్నారు. అటుతరువాత పస్కా విందు సిద్ధపరచమని పేతురు యోహానులకు ఆజ్ఞాపించాడు.
సాయంకాలం యేసు తన పండ్రెండుమంది శిష్యులతో పట్టణములో ఒకచోట చేరివున్నారు.
ఈ రాత్రి నేను పని ముగిస్తాను.


నేను శ్రమపడకముందు మీతో కలసి పస్కావిందు ఆచరించాలని ఆశించాను.
అధికారములో ఉన్నవారు అందరితో సేవచేయించుకుంటారు, అయితే మీరు దానికి భిన్నంగా ఉండాలి.
మీలో అధికారియైఉండగోరినవాడు మొదట దాసుడైవుండాలి.
నేను మీ మధ్య పరిచారకునిగా ఉన్నాను.


ప్రభువా, బానిసలా నీవు నా పాదములు కడుగుతావా? నేను దీనికి ఒప్పుకోను.
నన్ను నీ పాదములు కడుగనీయకపోతే నీవు నాతో పాలివాడవుకాలేవు.
ప్రభువా, అలాగైతే నన్ను తలనుంచి కడుగుము!!
స్నానము చేసిన వాడు కాళ్ళు కడుగుకుంటే చాలు.
మీరు నన్ను ప్రభువా, బోధకుడా అని పిలుస్తున్నారు, మంచిదే. మీరు కూడా ఒకరికొరకు ఇలాగే పరిచర్య చేయాలి.
మీలో ఒకరు నన్ను అప్పగిస్తారు.
ప్రభువా నేనా?
నేనైతే ఎప్పటికీ అలా చేయను!
యూదా, నీవు చేయునది త్వరగా చేయుము!


నన్ను జ్ఞాపకముచేసికొనుటకు దీనిని చేయుడి.
ఈ రొట్టెను తినండి, ఇది నా శరీరము.
ఈ పాత్రలోనిది త్రాగండి, ఇది పాపక్షమాపణ నిమిత్తము చిందించబడుచున్న నా రక్తము. దేవుడు మీతో నూతన నిబంధన చేయుచున్నాడు.
మీరు ఒకరి నొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను. నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను.
మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైనయెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురు.
స్వామి, నేను అనుసరిస్తాను మీరు ప్రతిచోటా. నేను నీ కోసం నా జీవితాన్ని ఇస్తాను.
పేతురు, నన్ను ఎరుగనని నీవు ముమ్మారు చెప్పకముందు కోడికుయదని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.



ఆదినమే సాయంకాలమైనపుడు యేసు తన శిష్యులతో కలసి పట్టణమును విడిచిపోయెను. యూదా వారితో కూడా లేడు...
నేను మిమ్మును విడిచి వెళ్ళుచున్నాను, అయితే నా తండ్రి మీకొరకు పరిశుద్ధాత్మను పంపుతాడు. ఆయన వచ్చినపుడు మీతోనూ మీలోనూ నిత్యము నివసిస్తాడు, మిమ్మును నడిపిస్తాడు.
మీకు తెలుసా...
నేనే మార్గమును, సత్యమును, జీవమును అయివున్నాను. నా ద్వారా తప్ప ఎవడును తండ్రియొద్దకు వెళ్ళలేడు.
మీరు ఇక్కడ నిలవండి. నేను ఇంకా కొంచెము దూరము వెళ్లి ప్రార్ధన చేసుకుంటాను.
తండ్రీ, నీకిష్టమైతే ఈ వేధన నానుంచి దూరం చేయండి.
అయినను నా ఇష్టము కాదు, నీ చిత్తమే సిద్ధించును గాక!


మీరెలా నిద్రపోగలుగుతున్నారు? లేవండి, నన్ను అప్పగించువాడు ఇక్కడే ఉన్నాడు.
నేను ముద్దు పెట్టుకొనిన వాడిని మీరు పట్టుకోండి.
బోధకుడా!
యూదా, ముద్దుపెట్టి మేస్సీయాకు ద్రోహంచేస్తున్నావా?
ప్రభువా, నేను వానిపై పోరాదమంటావా?
ఆగు!
ఎప్పడైతే యేసు తనను బంధించడానికి అవకాశామిచ్చాడో, వెంటనే ఆయన శిష్యులు తలోదిక్కూ పారిపోయారు.


యేసును యుదామతాధికారియైన ప్రధాన యాజకుని యొద్దకు తీసుకువెళ్ళారు. పేతురు మరియు యోహానులు యేసును వెంబడి వెళ్లి దూరము నుంచి గమనిస్తున్నారు....
పేతురు ద్వారము దగ్గర నెమ్మదిగా రహస్యంగా ద్వారము దగ్గర నిలబడ్డాడు...
నీవును ఈ మనుష్యుని శిష్యులలో ఒకడవుకావా?
నేను కాను, నేనతనిని ఎరుగను.
నీవును ఆయన శిష్యులలో ఒకడవుకావా?
అస్సలు కానే కాదు!
నేను ఖచ్చితంగా ఉన్నాను, మీరు అక్కడ ఉన్నారు! మీరు గెలీలియన్!
నేను కాను, నేనతనిని ఎరుగను. మీరేమి మాట్లాడుతున్నారు?




కొక్కొరొక్కొ...
యేసు దూరమునుంచి
తిరిగి పేతురు వైపు చూచాడు...
మాపై ప్రవచించు, నిన్ను
కొట్టింది ఎవరో చెప్పు?
ఉదయమున యేసును యూదుల సమాజమందిరములోనికి తీసుకొని
వచ్చారు. ప్రధాన యాజకుడు యేసును ప్రశ్నించడం ఆరంభించాడు...
నీవు దేవుని
కుమారుడవా?
అవును
నీవన్నట్టే.
దేవదూషణ! ఇతడు మరణశిక్షకు
పాత్రుడు. రోమీయులు ఇతనికి
శిక్ష విధించవలసిందే!



యేసును రోమా గవర్నర్ పిలాతు దగ్గరికి తీసుకొచ్చారు. యూదా మతాధికారులు నానా విధమైన నేరారోపణలు చేస్తూ ఆ సభను రెచ్చగొట్టే ప్రయత్నంచేసారు...
వీరు వేస్తున్న నిందలకు నువ్వేమి సమాధానమిస్తావు? నీవేమీ మాట్లాడవా??
నువు చేసిన నేరమేమిటి?
నేను సత్యమును గూర్చి సాక్ష్యమివ్వడానికి వచ్చాను.
సత్యమంటే?
అతనియందు ఏ దోషమును నాకు కనబడలేదు; అయినను పస్కా పండుగలో నేనొకని మీకు విడుదలచేయువాడుక కలదు గదా; నేను యూదుల రాజును విడుదల చేయుట మీకిష్టమా? లేక బరబ్బనా?



బరబ్బ
బరబ్బను విడుదలచేయండి!
ఈ యేసును నేనేమి చేయాలి?
సిలువవేయండి!
అతడు తనను తాను రాజునని ప్రకటించుకుంటున్నాడు!
మీరు అతనిని విడుదల చేస్తే, మీరు ఏ స్నేహితుడూ కాదు సీజర్ యొక్క.
అతనికి బదులుగా నీవు విడుదలపొంది వెళ్ళవచ్చు.
యేసుకు బదులుగా బరబ్బ విడుదలచేయబడ్డాడు. ఈ బరబ్బ బందిపోటుదొంగ...
..., 37, 38, 39
ఇతని రక్తము విషయములో నేను నిరపరాధిని.
యూదుల రాజా జయము!



ఇదిగో మీ రాజు!
సిలువ వేయండి!
వానిని వెలివేయండి!
వానిని సిలువ వేయండి!
పిలాతు ఆమోదించాడు.
యేరుశాలేము వీధులగుండా
యేసు తన సిలువను
తాను మోస్తూ వెళ్ళాలి...
యేసు సిలువవేయబడిన స్థలం
పట్టణప్రాకారము వెలుపల.
ఆ కొండపేరు గొల్గొతా,
అనగా కపాలము అని అర్థము...
ఇక్కడ సైనికులు యేసును
మేకులతో చెక్క
సిలువకు బిగించారు...




ఇదే సమయంలో యూదా తాను చేసిన ద్రోహానికి పరితాపంపొందుతున్నాడు...
నేను తప్పుచేసాను.
నేను నిరపరాధి రక్తాన్ని అప్పగించాను.
మమ్మల్ని ఏం చేయమంటావు? నువు చేసినదానికి నువ్వే అనుభవించు!
ఇద్దరు నేరస్తుల నడుమ యేసు సిలువవేయబడ్డాడు...
తండ్రీ, వీరేమిచేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము.


సిలువ మీద మూడు భాషలలో వ్రాయబడిన వ్రాతకు, "యూదుల రాజైన యేసు..." అని అర్థము.
IESVS NAZARENVS REX IVDAEORVM
ΙΗΣΟΥΣ Ο ΝΑΖΩΡΑΙΟΣ
Ο ΒΑΣΙΛΕΥΣ ΤΩΝ ΙΟΥΔΑΙΩΝ
నొప్పిని నివారించే ద్రవాన్ని యేసు త్రాగకుండా నిరాకరించారు...
సైనికులు ఆయన అంగీకొరకు చీట్లు వేసుకున్నారు...
అవును, అతడు ఇతరులను రక్షిస్తాడు కానీ తనను తాను రక్షించుకోలేడా?
నీవు దేవుని కుమారుడవైతే కిందికి దిగిరా!
నిన్ను నీవు రక్షించుకుని మమ్మును కూడా రక్షించు!
దేవునికి కాస్తైనా భయపడు. మనము చేసిన నేరానికి మనము శిక్ష అనుభవిస్తున్నాం. ఆయన ఏ దోషము చేయలేదు.
నీ రాజ్యములో నన్ను జ్ఞాపకంచేసుకో...!!
నేడే నీవు నాతో కూడా పరదైసులో ఉంటావు.



మధ్యాహ్నం భూమి చీకటి కమ్మింది.... అప్పటికి మూడు గంటలు గడిచాయి...
యేసు తల్లియైన మరియ, ఆయన శిష్యులైన యోహాను ఆయనను గమనిస్తున్నారు...
ఇక మీదట మీరే తల్లి-కుమారులు.
నా దేవా, నా దేవా, నన్నెందుకు చేయివిడిచావు!?
నేను... దప్పిగొనుచున్నాను
తండ్రీ, నా ఆత్మను నీచేతికి అప్పగిస్తున్నాను.
సమాప్తమాయెను.....



పగలు మూడు గంటలకు యేసు మరణించారు.
ఒకసైనికుడు బల్లెము తీసుకుని యేసు ప్రక్కలోగుండా
పొడిచాడు. నీళ్ళు మరియు రక్తము ప్రవహించాయి.
ఆయన హృదయము నలిగిపోయింది....
“అతడు వధకు తేబడిన గొర్రెపిల్ల
వలె మౌనియాయెను”
అని లేఖనాలలో వ్రాయబడింది.
“మన అపరాధముల కొరకు
ఆయన శిక్షనొందాడు. మన
పాపముల నిమిత్తము
చంపబడ్డాడు.”
రావలసిన మేస్సీయా
ఆయనేనా? కాదా?
రా, మనము ఆయనను
సమాధిచేయవచ్చో లేదో
తెలుసుకుందాం...
అరిమత్తయి యోసేపు మరియు నికోదేము
యేసు దేహమును సిలువపైనుంచి తీసుకొని,
గుడ్డలతో చుట్టి ఒక రాతి
సమాధిలో దానిని ఉంచారు...



పస్కా పండుగ తరువాత విశ్రాంతి దినమున కొందరు స్త్రీలు సమాధిని దర్శించడానికి బయలుదేరి వెళ్ళారు...
రాయి దొరిలించబడివుంది...!
సజీవుడైన వానిని మృతులలో ఎందుకు మీరు వెదకుచున్నారు? ఆయన చెప్పిన రీతినే లేచివున్నాడు. మీరు వెళ్లి ఈ సంగతి శిష్యులకు తెలియజేయండి!
వారు ఇది వినినపుడు, పేతురు మరియు యోహానులు దగ్గరకు పరుగెత్తివెళ్ళారు...
ఏమి జరిగింది?
ఇది ఖాళీగావుంది.



బయట సమాధుల తోటలో...
అమ్మా, ఎందుకు ఏడుస్తున్నావు? నీవెవరికోసం వేదకుచున్నావు?
తోటమాలీ, నీవు నా ప్రభువును ఎత్తుకునిపోయావా?
మరియా!
ప్రభువా!
నన్ను ముట్టుకోవద్దు. నీవువెళ్ళి, మీ తండ్రియు నా తండ్రియు మీ దేవుడును నా దేవుని యొద్దకు వెళ్తున్నానని నా సహోదరులతో చెప్పు.



అదే రోజున ఇద్దరు శిష్యులు నిరాశచెంది, యేసు సిలువవేయబడిన విషయమై మాట్లాడుకుంటూ తిరిగి వారి గ్రామానికి వెళ్ళిపోతున్నారు, అప్పుడు యేసు వారిని మార్గమధ్యలో కలుసుకున్నాడు...
పవక్తలు చెప్పినది నీవు నమ్మడంలేదా? మేస్సీయ శ్రమపడి తిరిగి మహిమలో చేర్చబడతాడని నీవు నమ్మడంలేదా? ఆయనను గూర్చిన సంగతులన్నీ లేఖనాలలో వ్రాయబడి ఉన్నాయి కదా...
వారితో వచ్చిన బాటసారి రొట్టెను విరచి వారికి పంచినపుడు వారు ఆయన యేసు అని గుర్తించారు...., వెంటనే ఆయన వారికి అదృష్యుడైపోయాడు...
ఆయన యేసే కదా...!
వారు పరుగెత్తి వెళ్లి యేరుశాలేములోని వారి స్నేహితులను కలుసుకున్నారు...
మేము ప్రభువును చూచాము!
మరియ, పేతురు కూడా చూచారు!
అకస్మాత్తుగా...
మీకు సమాధానము కలుగునుగాక!
ఇది నేనే అని మీరు నమ్ముటలేదా? ఇదిగో నా చేతులను నా పాదములను చూడుడి!
నా దేవా, నా ప్రభువా!



ఇలా నలుబది దినములు యేసు తన శిష్యులకు అగపడుతూ వచ్చారు. ఒక సందర్భంలో, ఒకేసారి ఐదువందల మందికి అగుపడ్డారు. ఆయన శిష్యులు గలిలయకు తిరిగి వెళ్ళిపోయారు. ఒకరోజున వారు మరలా చేపలు పట్టడానికి వెళ్ళినపుడు...
పిల్లలారా! తినుటకు మీయెద్ద ఏమైనా ఉన్నదా!?
మేమేయు పట్టలేకపోయాం...!
మీ వలలు దోనే కుడిప్రక్కన వేయండి!
ఓహ్...! ఎంత పెద్ద పెద్ద చేపలో!
ఆయన ప్రభువే సుమా!
బోధకుడా!
రండి, వచ్చి నాతో భోజనముచేయండి!




పేతురు, నీవు నన్ను ప్రేమిస్తున్నావా!?
యేసు ఈ ప్రశ్న పేతురును మూడుసార్లు అడిగారు...
అవును ప్రభువా, నేను నిన్ను ప్రేమిస్తున్నానని నీవే ఎరుగుదువు
నా గొర్రెలను కాయుము.
నన్ను వెంబడించుము!
పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇవ్వబడినది. మీరు సర్వలోకమునకు వెళ్లి సమస్త జనులను నాకు శిష్యులనుగా చేయండి. తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ నామమున వారికి బాప్తీస్మమిచ్చుచు నేను ఎయే సంగతులు మీకు ఆజ్ఞాపించితినో వాటిని గైకోనవలేనని వారికి బోధించుడి.
ఇదిగో యుగాసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నాను!
ఈ మాటలు చెప్పి యేసు భూమిని విడచి ఆరోహణమైపోయారు. అయితే ఆయన మరలా వస్తానని వాగ్దానం చేసాడు...


యేసు శిష్యులు ప్రార్ధనలో కనిపెట్టడానికి యేరుశాలేములో నిలిచిపోయారు. యాభైదినములైన తరువాత, అనగా పెంతెకోస్తు పండుగ దినమున పరిశుద్ధాత్మ వారిమీదికి దిగిరావడం జరిగింది. యేసులో ఉన్న పరిశుద్ధాత్ముడు ఇప్పుడు ఆయనయందు విశ్వసించిన శిష్యులలో కూడా ఉన్నాడు. ఆయనను వెంబడించిన వారు ఇప్పుడు శక్తివంతమైన సాధనాలుగా మారిపోయారు. అనేక జనులు యేసును గూర్చిన వార్తను వినగలుగుతున్నారు...




ఇప్పుడు ప్రపంచ వ్యాప్తముగా అనేకులు పార్ధనచేయుటకు బైబిల్ చదువుటకు సమాజముగా కూడుకుంటున్నారు. వారు దేవుని క్రుపలో జీవిస్తున్నారు. వారు ఒకరినొకరు ప్రేమిస్తూ ఒకరి అవసరతలో మరొకరు సహాయంచెసుకుంటున్నారు. వారు తమ శత్రువులను సహితం ప్రేమిస్తారు. వారి పాపములకు ప్రాయశ్చిత్తం కలిగినదని జ్ఞాపకంచేసుకోవదానికిగాను క్రమముగా రొట్టె విరచి ద్రాక్షరసము తీసుకుంటారు. వారు పరిశుద్ధాత్మ చేత నింపబడినవారై, శక్తివంతమైన నూతన జీవితాన్ని పొందుకున్నారు.


మనుష్యులంతా సమాధానము కలిగి జీవించడానికి కావలసినవన్నీ యేసు సమకూర్చారు...
ఆయన ప్రేమకు కృతజ్ఞతలు చెల్లించే జీవిత విధానాన్ని అలవరచుకో! ఆయననుంచి పొందుకొని ఆయనను ఆరాధించు!
లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగానీ లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు. ఎందుకనగా దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను!
WILLEM DE VINK


# ❖ బైబిల్

యేసు జీవిత చరిత్ర బైబిల్ గ్రంధములో పొందుపరచబడింది. ఈ భూమి మీద అతి ఎక్కువగా చదవబడిన పుస్తకము బైబిల్ తప్ప మరొకటి లేదు. అనేక పుస్తకాలతో నింపబడిన పుస్తక బాండాగారం బైబిల్. దీనిని వ్రాయడానికి 1500 సంవత్సరాల కాలం పట్టింది. దాదాపు 1900 ల సంవత్సరాల క్రితం జరిగిన చరిత్ర దీనిలో ప్రస్తావించబడింది. దేవుడు తన ప్రజల జీవితములో ఎలా కల్పించుకున్నాడు అనే కథాంశాలతో బైబిల్ నిండి ఉన్నది. దేవుడు ఎవరు అనే విషయం యేసు క్రీస్తు జీవితము ద్వారా స్పష్టముగా అర్ధమవుతుంది.

## ❖ యేసు జీవిత చరిత్ర

బైబిల్ గ్రంధములో ఒక 4 పుస్తకాలు యేసు జీవిత చరిత్రను నేరుగా ప్రస్తావించాయి.

ఈ పుస్తకాలకు వాటి రచయితల పేర్లు పెట్టబడ్డాయి. వీరంతా యేసు క్రీస్తు సమకాలీనులు.



1. మత్తయి – ఈయన యేసు శిష్యులలో ఒకడు. ఇతడు సుంకపు గుత్తదారునిగా పనిచేసేవాడు. ఇశ్రాయేలు ప్రజలతో (యూదులు) యేసు ఎలా వ్యవహిరించాడు అనే విషయాన్ని ముఖ్యంగా వర్ణిస్తూ తన పుస్తకాన్ని వ్రాసాడు.

2. మార్కు – యేసు పరిచర్యచేస్తున్న కాలములో ఇతడు ఇంకా యుక్తవయస్కుడు. యేసు చేసిన అద్భుతాలు ఎక్కువగా తన పుస్తకములో వ్రాసాడు.

3. లూకా – ఇతడు వృత్తిరీత్యా వైద్యుడు. ఇతనికి యేసుతో వ్యక్తిగత పరిచయంలేదు. కానీ యేసు సామాన్య ప్రజానీకంతో ఎలా వ్యవహరించాడో చాల స్పష్టంగా తన పుస్తకంలో వివరించాడు.


4. యోహాను – ఇతడు కూడా యేసు శిష్యులలో ఒకడు. యేసు ఎవరు? తాను దేవుడైవుండి కూడా, మానవులను తమ పాపములనుండి విడిపించడానికి ఎలా మానవునిగా మారాడు అని సుస్పష్టంగా తెలియజేసే ప్రయత్నంచేసాడు.

## ❖ యేసు పుట్టుక

యేసు తల్లియైన మరియ వివాహము కాకమునుపే పరిశుద్ధాత్మ వలన గర్భవతి అయింది. ఆయన జన్మించే వరకు ఆమె కన్యకగా ఉండిపోయింది. దేవుడు తన అద్భుతశక్తి చేత యేసు పుట్టుకను జరిగించాడు. ఈ అద్భుతము యేసు పుట్టకమునుపు వ్రాయబడిన పురాతన పుస్తకాలలో ప్రవచానాత్మకంగా ప్రకటించబడింది. యేసు పుట్టినపుడు గొప్ప వీరునిగా లేదా ప్రత్యేకమైన వానిగా పుట్టలేదు. సత్రములో స్థలములేనందున ఆయన ఒక పసుల పాకలో జన్మించాడు.


## ❖ యేసు చేసిన అద్భుతాలు

యేసు అనేక అద్భుతాలు ప్రదర్శించాడు. 40 కంటే ఎక్కువ అద్భుతాలు, స్వస్తతలు, సూచకక్రియలు బైబిల్ గ్రంథములో పొందుపరచబడ్డాయి. ఇటువంటి అద్భుతాలు మహత్కార్యాల ద్వారా దేవుని ప్రేమను మరియు శక్తిని లోకానికి చూపిస్తూ దేవుడు తన ప్రజలకు మేలులు చేస్తూ వారు ఆనందంగా ఉండాలని కోరుతున్నాడని తెలియజేసాడు.





## యేసు మరణ పునరుద్ధానాలు



యేసు ఎందుకు చనిపోయాడు?

దీనికి బైబిల్ లో స్పష్టమైన వివరణ ఇవ్వబడింది.

మానవులంతా ఏదో ఒక సమయంలో తప్పులు చేసినవారే. ఇవి దేవునికి అంగీకారయోగ్యమైనవి కావు, తద్వారా ఆయన విచారము మరియు కోపముతో ఉన్నాడు. ఇలాంటి తప్పులనే పాపము అంటారు. ఈ పాపములు మానవుడు దేవునికి సన్నిహితునిగా ఉండకుండా అడ్డగిస్తాయి. ఇందుకొరకే యేసు ఈ భూమి మీదకు వచ్చారు. తన ఇష్టానుసారం మన పాప శిక్షనంతా తనపై వేసుకొని తాను భరించడానికి సిద్ధమయ్యాడు. పాపమునకు శిక్ష మరణమే. యేసు మనకొరకు మన స్థానములో చనిపోయాడు కాబట్టి, ఇపుడు మనము మరలా దేవునికి స్నేహితులము కావచ్చు. అయితే మనము మన అపరాధములను ఒప్పుకుని పశ్చాతాపపడి ఆయనయందు విశ్వాసముంచాలి.

యేసు చనిపోయి మృతులలోనుండి తిరిగిలేచాడు. దీని ద్వారా ఆయన మరణముకంటే బలమైన వాడని దేవుడు నిరూపించాడు.

ఇప్పుడు యేసు మనతో కూడా నివసిస్తున్నాడు. ఎందుకంటే ఆయన సజీవుడు. ఆయన నిత్యము మనకు స్నేహితునిగా ఉండగలడు. మనము దేవునికి మహిమకరముగా ఎలా జీవించాలో మనకు నేర్పించి మనకు తోడుగా ఉంటాడు.

## ప్రార్ధన

నీవు చేసిన అపరాధము నిమిత్తము నీవు పశ్చాత్తాపపడి దేవునితో స్నేహితునిగా ఉండాలని కోరుకున్నట్లయితే ఈ క్రింది విధంగా ప్రార్ధించవచ్చు:

"ప్రియమైన దేవా, నీవు నన్నెంతగానో ప్రేమించావు.
నీవు నీ కుమారుడైన యేసును నాకొరకు పంపించావు.
నేను చేసిన అపరాధములు మరియు పాపముల కొరకు ఆయన సిలువలో మరణించారు.
నేను చేసిన అపరాధములను బట్టి నేను పశ్చాత్తాపపడుతున్నాను, నన్ను క్షమించు.
యేసు నా పక్షమున ఉన్నాడు, నీకు కృతజ్ఞతలు.
నిత్యము నేను నీకు చెందినవానిగా జీవించగోరుచున్నాను.
నీవు కోరిన విధంగా నీ చిత్తానుసారముగా జీవించుటకు నాకు నేర్పించవా?
నిత్యము నాతో కూడా ఉండవా?
నా ప్రార్ధన ఆలకించినందుకు నీకు కృతజ్ఞతలు.
నీవు వాగ్దానముచేసినది నేరవేర్చువాడవని నేను నమ్ముతున్నాను!"

## ❖ నీవు మరియు యేసు

యేసు జీవిత చరిత్ర ఒక తెరచిన పుస్తకం. ఆకాలంలో ఈ కాలంలో కూడా ఆయన మానవుల స్నేహితుడు. కాలం మారింది. నేటి దినాలలో ప్రజలు గాడిదలు గుర్రాలపై ప్రయాణం చేయడంలేదు, కార్లు విమానాలు వినియోగిస్తున్నారు. కానీ దీనిబట్టి యేసుకు జరిగే వ్యత్యాసం ఏమీ లేదు. ఆయన ఇశ్రాయేలు ప్రజలతో ఎంత సన్నిహితంగా ఉన్నాడో మనతో కూడా అంతే సన్నిహితంగా ఉండగలడు.

ఆయన అదృశ్యునిగా ఉన్నప్పటికీ నిజస్వరూపుడే. నేడు నీతో స్నేహాన్ని కోరుతున్నాడు. నీవు ఆయన స్వరాన్ని వినవచ్చు ఆయనతో ప్రేమ సంబంధములో నివసించవచ్చు.

ఈ యేసును గూర్చి మరియు ఆయనతో జీవితము గడుపుటను గూర్చి మరింతగా తెలుసుకోనగోరుచున్నారా? అయితే ఇలా చేయండి:

1. ఇప్పుడే బైబిల్ చదవడం ప్రారంభించు (ఉదాహరణకు లూకా సువార్తను చదవడం ప్రారంభించు).
2. ప్రార్థనచేయడం ఆరంభించు (దేవునితో మాట్లాడడం మరియు ఆయన చెప్పినది వినడం – దీనికి నువు ప్రత్యేకమైన పదజాలం వాడనక్కరలేదు).
3. ఇతరులతో యేసును గూర్చి మరియు బైబిల్ గూర్చి మాట్లాడుతూ ఉండు. సహవాసంచేస్తూ క్రమముగా సమాజముగా కూడుకొనాలని యేసు తన శిష్యులను ప్రోత్సహించాడు. ఆ విధంగా వారు అనేక విషయాలను నేర్చుకుని ఆయనను గూర్చి ఇంకా తెలుసుకోగలరు.

Jesus Messiah: First Telugu edition: 2019
ISBN: 978-90-73150-79-9

Reprints by: Divine Media (Amravati-MH-India)
email: divine_sagar@yahoo.co.in
Phone: +91-7276 487 095
web: www.divinemedia.webs.com

Text and illustrations: Willem de Vink.
Copyright © 1993 Stichting Wereldtaal, Published in Dutch as “Jezus Messias”.
Digital copyright under the terms of the Creative commons BY-SA licence
All rights of translation, reproduction and adaptation reserved for all countries.



**యేసు మాసయ్య** ఇది నిజమైన కథ యేసు దూత. అతను ఇజ్రాయెల్ లో నివసించారు సుమారు 2000 సంవత్సరాల క్రితం. కలుసుకున్న అందరూ ఆయన ఆశ్చర్యపోయారు. ఎవరూ ఎప్పుడూ అతను ఏమి చేసాడో. ఎవరూ ఎప్పుడూ చెప్పలేదు అతను చెప్పాడు విషయాలు. అద్భుతాలు జరుగుతున్నాయి యేసు ఎక్కడ ఉన్నాడు. మరియు అతను ఆనందం తెచ్చాడు శ్రద్ధ తీసుకున్న అందరికీ ఆనందం ఆయన మాట వినండి. అకస్మాత్తుగా అది ఒక వచ్చింది ముగింపు.

అతని శత్రువులు ఉన్నారు అతన్ని ఉరితీశారు. కానీ అది ముగింపు కాదు. చదవండి నీకు ఇది ఎలా జరిగింది మరియు చూడండి ఎలా కథ యేసు దూత కొనసాగుతుంది!

భాష: తెలుగు

**ISBN: 978-90-73150-79-9**